కథానిక

# బామ్మగారి సామెతలు

**అనగనగా బామ్మగారు,**
**ఆ వెనక ఆవిడ**
**చోద్యాలు...మధ్యలో**
**మనవడు...**

పుష్పాల సూర్యకుమారి



సమయం మధ్యాహ్నం రెండు గంటలు కావస్తోంది. బామ్మగారు ఆందోళనా వేదనాలతో వీధి గుమ్మం వైపు పదే పదే చూస్తోంది. ఉదయమనగా ఇంట్లో నుంచి బయటికి వెళ్ళిన తన మనుమడు కిశోర్ రెండయినా ఇల్లు చేరుకోక పోయేసరికి ఆ ముసలి ప్రాణం ఒకటే ఆందోళనా, ఆలజడి, కంగారుతో కొట్టుకోసాగింది. ఆమె ఇంట్లో నుంచి వీధిలోకి వీధిలో నుంచి ఇంట్లోకి కాలుగాలిన పిల్లిలా తిరుగుతోంది.

తన మనుమడికి ఏడేళ్ళ వయసప్పుడు తన కొడుకూ, కోడలూ యేక్సిడెంటులో పోయారు. ఆనాటి నుంచి ఈనాటి వరకూ వాడికి తల్లీ తండ్రీ అన్నీ తానే అయి కంటికి రెప్పలా కాపాడుకుంటోంది. ఏలోటూ లేకుండా ఎంతో గారాబంగా పెంచుకొచ్చింది. "బామ్మా, ఇప్పుడే ఓ అరగంటలో వస్తానే" అని చెప్పి వెళ్ళిన మనిషి ఇంత టైమ్ అయినా రాలేదు. ఎక్కడికెళ్ళాడబ్బా. ఒకవేళ కాలేజీకి వెళ్ళాడాంటే... ఈరోజు కాలేజికి సెలవాయె... ఫ్రెండ్ ఇంటికి కూడా వెళ్ళే అలవాటు లేదే. మరి ఏమయ్యాడబ్బా. ఒకవేళ నా పిచ్చి తండ్రికి ఏమీ అవ్వలేదు కదా?! ఆ ఊహే భరించలేనట్టు ఆమె నిలువెల్లా గజగజా వణికింది. "ఛ.ఛ. నీకెప్పుడూ ఇలాంటి పాడు ఆలోచన్లేవస్తాయేమిటి?" అంతరాత్మ చివాట్లు పెట్టింది. 'తప్పలేదులే కీడెంచి మేలెంచమన్నారు పెద్దలు" అని మనసు సమర్థించింది.

సరిగ్గా అట్టి తరుణంలో బామ్మగారి మనుమడు కిశోర్ ఓ పన్నెండేళ్ళ కుర్రాడ్ని వెంటబెట్టుకొని బామ్మగారి ఎదుట ప్రత్యక్షమయ్యాడు.

మనువడ్ని చూడగానే బామ్మగారి కళ్ళు మతాబుల్లా వెలిగాయి. నవ్వుతూ ఎదురువెళ్ళి "ఏరా, నాయనా. ప్రొద్దుటనగా ఇల్లు విడిచి వెళ్ళావు. ఇప్పటికా రావడం? ఒక్క క్షణం నువ్వు కనిపించకపోతే ఈ ముసలి ప్రాణం కొట్టుకొంటుందని నీకు తెలియదా? నీకేమైనా అయిందేమోనని ఎంత విలవిల్లాడిపోయానో తెలుసా?" గొంతు జీరబోయింది. కళ్ళు చెమర్చాయి. ప్రేమగా మనువడ్ని దగ్గరకు తీసుకొని మేనంతా నిమిరింది.

కిశోర్ కదిలిపోయాడు. "పిచ్చి బామ్మా! కొండంత అండగా నువ్వుండగా నాకేమీ కాదులేవే. విశ్రాంతి తీసుకోవలసిన ఈ ముసలి వయసులో కీళ్ళ నొప్పులతో ఒకప్రక్క బాధపడుతూనే ఇంటెడు చాకిరీ చేస్తున్నావు. వంట్లో ఎంత నలతగా వున్నా లెక్కచెయ్యకుండా వేళకు నాకు అన్నీ అమర్చి పెడుతున్నావు. నాకోసం నువ్వు పడే కష్టాలు చూడలేకపోతున్నానే. అందుకనీ నీకు ఇంటి పనిలోనూ, వంట పనిలోనూ చేదోడు వాదోడుగా వుంటాడని ఈ కుర్రాడ్ని తీసుకొచ్చాను" అంటూ విషయం వివరించాడు.

"అవునూ అడగటం మర్చేపోయాను. ఈ కుర్రాడు ఎవరు? ఎక్కడ్నుంచి తీసుకొచ్చావు?" ఆరాగా ప్రశ్నించింది నిశితంగా చూస్తూ.

"నువ్వు పనిమనిషి లేక బాధపడుతున్నావుగా. అందుకనీ, పది రోజుల క్రితం ఒక పని అబ్బాయిని చూసిపెట్టమని మా కాలేజీలో పనిచేస్తున్న ఆయాతో చెప్పాను. "మా అక్క కొడుకున్నాడు బాబూ. ఇంటికొచ్చి తీసుకెళ్ళ"మని తన అడ్రస్ చెప్పింది. ఈరోజు ఎలాగూ కాలేజీ సెలవు కదా. ఆయా ఇంటికెళ్ళి వీడ్ని వెంటబెట్టుకొచ్చాను. బామ్మా, పాపం చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్నాడు. నన్నెలా చూస్తున్నావో వీడ్ని అలాగే చూడవే" బ్రతిమాలుతూ అడిగాడు.

బామ్మగారు పని కుర్రాడి వేపు నిశితంగా చూస్తూ "సర్లే! ఇంతకీ ఎక్కడైనా పనిచేశాడా, లేదా?" ప్రశ్నించింది.

"ఆ! నాలుగుచోట్ల చేసి మానేసాడట."

"మరి ఎందుకు మానేసాడట?" ఆసక్తిగా అడిగింది.

"బామ్మా, అవన్నీ నాకు తెలియదే. నీకన్నీ ఆరాలే. నీ మాటలతో వాడ్ని బెదరగొట్టేయకు" విసుక్కొన్నాడు కిశోర్.

"అదికాదురా. వీడు అన్నిచోట్ల చేసి మానేసాడంటే వీడిలో ఏదో లోపం వుండే వుంటుంది" అంటూ వాడ్ని నఖశిఖ పర్యంతం పరీక్షిస్తూ "వరేయ్ కిశోర్. వీడు చూడగా వెర్రిబాగుల వెధవలా అగుపిస్తున్నాడురా. పని చేస్తాడంటావా" సందేహంగా అడిగింది.

విసుగ్గా ముఖం పెట్టి "బామ్మా, ఏ పనిమనిషయినా నీ దగ్గర నాలుగు రోజులు పనిచేసిందా రోజుకో పని మనిషిని పెట్టుకొనడం, వాళ్ళతో పోట్లాట పెట్టుకొని పనిలోనుంచి తీసేయడం నీకు బాగా అలవాటైపోయింది. ఇక ఈ జన్మకు మనకు పనివాళ్ళు దొరకరు. మరి నీ ప్రతాపం అటువంటిది. వీడితోనే అడ్జస్టయి మంచిగా చెప్పి చేయించుకో. కాస్త అమాయకుడంతే." హెచ్చరిస్తున్నట్టుగా అన్నాడు కిశోర్.

"సర్లె! ఇంతకీ వీడికి జీతమెంతట?"

"జీతం ప్రశ్న లేదు. తిండీ బట్టా పెడితే చాలు" అన్నాడు కిశోర్.

బామ్మగారు ఆలోచనల్లో పడింది. "ఈరోజుల్లో పనివాళ్ళు వెధవది రోజుకి ఓ గంట పనిచేసి నెలకి రెండు మూడు వందలు పట్టుకుపోతున్నారు. వీడి కయితే జీతం ప్రసక్తి లేదు. ఇదే బాగుంది" అని మనసులో సంతృప్తి పడింది.

"బామ్మా! తల్లీ తండ్రీ లేని అనాథ. కాస్త వాడిమీద జాలి చూపించవే. ప్రతిదానికీ సాధించకు. మరీ ఎక్కువ పని చెప్పేవు. భయపడి పారిపోగలడు" అన్నాడు కిశోర్.

"నువ్వు మరీ విడ్డూరంగా చెబుతావు. పని చెప్పకుండా మూడుపూటలా తిండిపెట్టి నెత్తికెక్కించుకోమంటావా? 'రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్ళపై నడిచిందట!' పనివాళ్ళ విషయంలో బొత్తిగా మెతక మనుషుల్లా వుండకూడదు. కొంచెం కఠినంగానే వుండాలి" అంటూ మనవణ్ణి మందలించింది.

"సరే! నీ ఇష్టం" అంటూ కిశోర్ అక్కడి నుంచి విష్క్రమించాడు.

బామ్మగారు వాడివేపు తిరిగి "ఒరేయ్! నీ పేరేమిట్రా" అడిగింది.

"వుల్లయ్యండి!" చెప్పాడు వాడు.

"గిన్నెలు కడగడం, బట్టలు ఉతికించడం, గదులు ఊడ్వడం వచ్చా?"

"ఓ! అన్నీ చేస్తానండమ్మగారు!"

"సరే! అయితే వంట గదిలో సింక్‌లో అంట్లు పడేసాను. ముందు అవి కడిగిపెట్టు" అంటూ వంట గదిలోకి దారితీసింది బామ్మగారు. ఆమెను అనుసరించాడు వుల్లయ్య.

* * * * *

ఓ నెల రోజులు గడిచిపోయాయి. ఈనెల రోజుల్లో వుల్లయ్యకి ఏ పని ఎలా చెయ్యాలో డైరెక్షన్ ఇచ్చి ఇచ్చి విసిగిపోయింది బామ్మగారు. తలప్రాణం తోక్కొచ్చింది ఆవిడకు. వాడికి ఒక్క పనీ అబ్బలేదు సరికదా... వాడితో విసిగిపోయిన బామ్మగార్కి కొత్తగా లేని జబ్బు ఒకటి బ్లడ్‌ప్రెషర్ వచ్చిపడింది.

డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని చదువుకొంటున్న కిశోర్‌కి వున్నట్టుండి వంటింట్లో నుంచి బామ్మ వుల్లయ్య మీద పెద్దగా కేకలు వేయడం వినిపించింది. కూర్చున్న తావు నుంచి లేచి వంటింట్లోకి వెళ్ళాడు.

"అమ్మయ్యో! నిక్షేపంలాంటి గాజుగ్లాసు బద్దలు గొట్టావు కదరా! మొన్ననే వంద రూపాయలు పెట్టి ఓ డజన్ గ్లాసులు కొనుక్కొచ్చాను. నీ చేతులు లూజట్రా?" అంటూ వాడిమీద రంకెలు వేస్తోంది.

"బామ్మా! ఊరుకోవే. ఏదో పొరపాటున చేతిలో నుంచి జారి క్రిందపడి వుంటుంది. దానికింత రాద్ధాంతం చేస్తావా ఏంటి?" అంటూ విసుక్కొన్నాడు కిశోర్.

"ఊరుకోవాలా? నీకిలానే వుంటుంది మరి! ఈ నెల్లాళ్ళలోనూ ఓ డజన్ గాజు గ్లాసులు, ఓ అరడజన్ కప్పులు, సాసర్లు పగులగొట్టాడు తెలుసా? అమ్మో! అమ్మో! నా ఇల్లు గుల్ల చేసేట్టున్నాడు. 'ఓలు తక్కువనీ, గుడ్డిదాన్ని పెళ్ళాడితే నెలకి ముప్పయి కుండలు బద్దలు గొట్టిందట...' ఈ వెరిబాగుల వెధవలానే" అంటూ వాడి నెత్తిమీద కోపంగా రెండు మొట్టికాయలు మొట్టింది.

వుల్లయ్యే చేత్తో నెత్తిమీద రాసుకుంటూ "బామ్మగారండీ. మరే.. మరే.. ఇప్పుడు... మీరు సామెత ఏదో అన్నారు కదండీ. దాని అర్థం ఏవిటండీ?" అమాయకంగా ప్రశ్నించాడు.

వాడివేపు గుర్రుగా చూస్తూ "నీ బొంద! ముందు ఆ గాజు పెంకులు ఎత్తు" అంటూ కసురుకుంది.

మళ్ళీ వాడి బుర్రలో మరొక అనుమానం తలెత్తింది. కొంచెం నసుగుతూ, భయంగా చూస్తూ "బామ్మగారండీ, బొందంటే ఏవిటండీ?" ఆసక్తిగా అడిగాడు.

"నీ మొద్దు బుర్రకి అన్ని విషయాలు తెలుసుకోవాలనే తహ తహ ఒకటి తక్కువా? ముందు పని చూడు" అంటూ చివాట్లు పెట్టింది.

వుల్లయ్య మరిక మాట్లాడకుండా పనిలో పడ్డాడు.

ఆ సాయంత్రం అయిదు అవుతుండగా బామ్మగారు వుల్లయ్య చేతికి డబ్బులిచ్చి "ఒరేయ్! మార్కెట్‌కి వెళ్ళి కూరగాయలు తీసుకురా. వెధవలు ఖరీదు ఎక్కువ చెబుతారు... సరిగ్గా బేరం చేసి పట్టుకురా. అరకిలో వంకాయలు నాలుగు రూపాయలు చెప్పాడనుకో రెండు రూపాయలకు అడుగు. తెలిసిందా?" అంది హెచ్చరికగా.

"అలాగేండి!" అంటూ బుర్ర ఊపాడు.

"గంగిరెద్దులా బుర్ర ఊపడం కాదు. నేను చెప్పిందంతా గుర్తుపెట్టుకో. వుల్లయ్యవ్యారం చేసావనుకో కాళ్ళు విరగ్గొడతాను" అంది గదమాయిస్తూ.

"వుల్లయ్యావ్యారం అంటే ఏవిటండీ?" అడిగాడు.

బామ్మగారు వుల్లయ్య వైపు చివ్వున కోపంగా చూసింది. "నువ్వు వాడికి తాతవు అవుతావో...

---

# నగుమోము గనలేని...

అబ్బ!
ఎన్ని నవ్వు ముఖాలో!
పాలనవ్వులు.. మురిపాల నవ్వులు
పూల నవ్వులు.. తేనె నవ్వులు
చల్లని వెన్నెల నవ్వులు
చందనపు నవ్వులు
చలువ పందిళ్ళ నవ్వులు
చిట్టిచేమంతుల చిరుహాసాలు
మందార మందహాసాలు
దొంతర మల్లెల దరహాసాలు
నవ్వుల నవరాత్రుల కోలాహలం కాదుగదా!
ఆనందానుభూతిని భగ్నం చేస్తూ
అలారం అదేపనిగా మోగింది.
కల కనికట్టు చేయడం మానేసింది
ప్చ్! అద్భుత ప్రపంచం అదృశ్యమయింది
వకీలీ నవ్వులకు మళ్ళీ నాంది!
దొంగ నవ్వులు!
బలవంతపు నవ్వులు!
వ్యంగ్యపు నవ్వులు
దుర్మార్గపు నవ్వులు
ఉత్తుత్తి నవ్వులు
ఉబుసుపోక నవ్వులు
వెలిగీ, ఆరే బ్యాటరీ నవ్వులు
వెలవెలబోయే నిరాశల నవ్వులు.
సహజత్వం లోపించిన నవ్వులు.
సజీవతను కోల్పోయిన నవ్వులు.
అన్నీ పొదుపు నవ్వులు.
పెదాలపై అతికిస్తూ, తీసేస్తూ
వగుబాటు నవ్వులకో నమస్కారం!
ఇది– నవ్వులు పూయని ఎడారిలోకం!
కనీసం ఓ ఒయాసిస్సయినా కనిపించదా?
నాలోని మనిషికి ఏదో చిన్ని చిన్ని ఆశ!

–జె. శ్యామల

వాడే నాకు తాత అవుతాడో నాకు తెలియదు గానీ, ముందు వెళ్ళి పని చూడు. వేలెడంత లేవు వెధవ ఆరాలు నువ్వూనూ. ఇందులో మాత్రం తెలివితేటలున్నాయి. పని చేయడంలో తెలివితేటలు చూపిస్తే బావుద్ను" అంటూ రుసరుసలాడింది.

వుల్లయ్య దెబ్బతో బెదరిపోయి మార్కెట్‌కి దారి తీసాడు. ఓ అరగంటలో బ్యాగ్ ఊవుకొంటూ తిరిగి వచ్చాడు.

బామ్మగారు వాడి చేతిలో బుట్ట అందుకొని, కూరగాయలు కింద పోసింది. వాటి వేపు పరీక్షగా చూసిన ఆమెకు కోపం తారస్థాయికి అందుకొంది. ఏముందీ చూడగా అన్నీ ముదిరిపోయిన బెండకాయిలు, వుచ్చిపోయిన వంకాయలు.

"వరేయ్! పిచ్చి సన్నాసీ! నీకసలు బుద్ధుందా? ముదిరిపోయిన బెండకాయలు, వుచ్చిపోయిన వంకాయలు పట్టుకొస్తావా? ఇవి కూర వండుకోవడానికా? పెంటమీద పారబోసుకోవడానికా?" తీవ్రంగా అడిగింది.

"మీరేకదండీ! రెండు రూపాయలకు బేరమాడమన్నారు? వాడు ముదిరిన బెండకాయలు, వుచ్చిన వంకాయలైతేనే రెండు రూపాయలకు ఇస్తానన్నాడు. అందుకనీ ఇవి తీసుకొచ్చాను" అన్నాడు వాడి తప్పేమీ లేదన్నట్టుగా.

"నీ ముఖం సంతకెల్ల! నీ తెలివి తెల్లారినట్టే వుంది. నిన్ను పంపించడం నాదిరా బుద్ధితక్కువ" అని గొణుక్కొంటూ వంటింట్లోకి దారితీసింది.

"నీ ముఖం సంతకెల్ల!" అంటే ఏమిటబ్బా! ఎంత ఆలోచించినా వాడి బుర్రకి బోధపడలేదు. తల చేత్తో కొట్టుకొన్నాడు. కాసేపటికి వాడి బుర్రలో మెరుపులాటి ఆలోచన తట్టింది. "ఒకవేళ నా ముఖాన్ని సంత్లో పారేసుకొచ్చానేవిటి? ఇప్పుడే వెళ్ళి వెతుక్కొని తెచ్చుకొంటాను" తనలో తాను తర్కించుకొంటు వుస్తపళంగా మార్కెట్‌కు బయలుదేరాడు. మార్కెట్టంతా గాలించాడు... ఎక్కడ వెదికినా వాడి ముఖం దొరకలేదు. పాపం వెదకి వెదకి విసిగి వేసారిన వుల్లయ్య విచార వదనంతో ఇంటికి దారితీసాడు.

వాడ్ని చూడగానే బామ్మగారు "ఏరా! వుల్లయ్యా! ఎక్కడికెళ్ళావు? ఇంట్లో ఎక్కడ పని అక్కడే వుంది" అడిగింది.

"నా ముఖం సంతకెళ్ళిందన్నారుగా! అందుకనీ తెచ్చుకోవడాన్కి మార్కెట్‌కి వెళ్ళాను" టకాలున అన్నాడు.

అక్కడే వున్న కిశోర్ వాడి మాటలకు పకపకా నవ్వి "ఏరా! వుల్లయ్యా! ఇంతకీ నీ ముఖం దొరికిందా?" హాస్యంగా ప్రశ్నించాడు.

వాడు విచారవదనంతో "లేదండి! గాలించినా దొరకలేదు" అమాయకంగా చెప్పాడు.

బామ్మగారు వుల్లయ్య వైపు గుర్రుగా చూస్తూ "నా కర్మకొద్దీ పిచ్చి వుల్లయ్యవు దావురించావురా! నిన్ను పనిలో పెట్టుకోవడం 'కొరవితో తల గోక్కున్నట్టు వుంది!" అంది అసహనంగా.

"బామ్మా! నీకు వుణ్యముంటుందే, నీ సామెతలన్నీ వీడి ఎదుట ప్రయోగించకు. వాటి అర్థం తెలియక ఈ తింగర వెధవ పిచ్చిపన్లు చేస్తున్నాడు" విసుక్కొన్నాడు కిశోర్.

"ఏం చేయనురా? నా నోరు విప్పానంటే ముందు సామెతలు, ఆ తరువాత మాటలు వస్తాయి. ఈ అలవాటు ఇప్పటిదా ఏమన్నానా? అంత తొందరగా పోవడానికి" అంది.

"అవునూ ఈ సామెతలు జబ్బు నీకెప్పుడు అంటుకొందే తల్లీ" అడిగాడు కిశోర్.

"అదేంట్రా అలా మాట్లాడతావు? నా సామెతలంటే నీకు చులకనగా వుందిగానీ, ఈ కాలనీలో పిల్లలంతా నా చుట్టూ చేరి 'బామ్మగారూ! బామ్మగారూ! సామెతలు చెప్పరూ' అంటూ ఎంత పీక్కుతింటారనుకొన్నావు? నేను సామెతలు చెబుతుంటే వాళ్ళెంత ఆసక్తిగా వింటారో తెలుసా?" అంది దర్పంగా.



## కొత్తవ్యూహం

అమితాబ్ బచ్చన్ కెరీర్ పూర్తిగా అయిపోయిందనిపిస్తుందన్న కాలంలో ఈ మధ్య రేఖ అమితాబ్ మళ్ళీ నేస్తు కట్టారని వార్తలొచ్చాయి. అయితే ఇదంతా అబద్ధమని, తన సినిమాల ఫెయిల్యూర్ గురించి పత్రికల దృష్టి మళ్ళించడానికి కావాలనే ఈ వుకార్లు వుట్టించడం జరిగిందని కొందరి అభిప్రాయం అమితాబ్ అన్ని వేళలా బాసటగా నిలిచిన భార్య జాయాబచ్చన్ ఇప్పుడు మళ్ళీ అమితాబ్‌ను ఆదుకోవడానికి తెరమీదకు వస్తున్నారు. అమితాబ్, జయ, షారుఖ్‌ఖాన్ కలసి ఒక చిత్రంలో నటించనున్నారు.

"సర్లే! నీకీ అలవాటు ఎలా అయిందో చెప్పలేదు" అన్నాడు.

"మీ తాతగార్ని పెళ్ళాడినప్పటి నుంచి. నిజం చెప్పాలంటే నాకయితే తెలుగు సామెతలు అంతగా తెలియదనే చెప్పాలి. మీ తాతగారి నోటివెంట ఎన్ని జాతీయాలు, ఎన్ని నానుడులు వుట్టుకొచ్చేవి అనుకొన్నావు. వుట్టగొడుల్లా! మీ తాతగారి పేరు పెట్టినందులకు నీకు ఒక్క అలవాటూ అబ్బలేదురా" ముసిముసిగా నవ్వుకొంటూ ఒక్క క్షణం గతంలోకి అడుగుపెట్టింది బామ్మగారు.

"నీ కబ్బిందిగా సామెతల జబ్బు! రోజూ ఆ సామెతలతో నా బుర్ర తినేస్తున్నావు కదా! ఎక్కడున్నాడో మా తాత మహానుభావుడు. పోతూ పోతూ ఈ సామెతల జబ్బు నీకంటగట్టి పోయాడు" గొణుక్కున్నాడు కిశోర్.

బామ్మగారు వాస్తవంలోకొస్తూ "ఏమిట్రా నీలో నీవే గొణుక్కొంటున్నావు?" అనుమానంగా అడిగింది.

"ఏమీ లేదే బామ్మా! నీ సామెతల హిస్టరీ ఇక అవుచేసి వంట పని చూసుకో" వచ్చే నవ్వును పళ్ళ బిగువున అదిమిపెడుతూ అన్నాడు.

"సర్లే రాత్రికి బోల్డన్ని సామెతలు చెబుతాను తొందరగా పడుకోకు" అంటూ వంటింట్లోకి దారి తీసింది.

కిశోర్ గుండెల్లో రాయి పడింది. "అయ్యో! రాత్రికి నన్ను నిద్రపోనివ్వకుండా సామెతల హిస్టరీతో నా బుర్ర తినేస్తుందేమో. మొదలుపెట్టిందంటే ఒక పట్టాన ఒదలదు. బామ్మ వంటింట్లో నుంచి రాకుండానే తాను గది తలుపులు బిడాయించుకొని ముసుగుతన్ని పడుకోవాలి" అని నిశ్చయించుకున్నాడు.

* * * * *

ఓ రోజు బామ్మగారు బియ్యం కడిగి డాబా మీదకు పట్టుకెళ్ళి ఎండలో గుడ్డపరచి బియ్యం ఆరబోసింది. వుల్లయ్యను పిలిచి "బియ్యం కడిగి ఆరబెట్టాను ఇక్కడ కూర్చో! కాకులు తింటాయి చూస్తూ ఉండు!" అంటూ పని పురమాయించింది.

"అలాగేండి బామ్మగారు! తప్పకుండా చూస్తాను మీరు క్రిందకు వెళ్ళండి!" అంటూ వుల్లయ్య భరోసా ఇచ్చి ఆ బియ్యానికి ఎదురుగా కూర్చున్నాడు. బామ్మగారు ఆరబోసిన బియ్యంవేపు పరిశీలనగా చూసాడు. వాడి బుర్రలో ఏవేవో సందేహాలు ముసురుకొన్నాయి!" సుమారు నాలుగు కిలోల బియ్యం ఉంటాయి! ఇవన్నీ కాకులు తినడానికేనా అమ్మగారు ఆరబోసారు? అమ్మగార్కి అసలు బుర్ర లేదు...లేకపోతే ఇన్ని బియ్యం కాకులు తింటాయి చూస్తూండమంటుందా? ఓహో! అర్థమైంది...అర్థమైంది..అమ్మగారి ఆలోచన! పక్షులు తింటే వుణ్యం వస్తుందని ఆరబెట్టి ఉంటారు!" అని తనలోతాను తర్కించుకొంటూ ఆశగా ఆకాశం వైవు చూసాడు కాకులు కనిపిస్తాయేమోని! కానీ, ఒక్క కాకి కూడ కనిపించలేదు. విచారంగా అయ్యో! అమ్మగారి కోరిక తీర్చేందుకు కనీసం ఒక్క కాకయినా వచ్చి ముట్టదేమిటబ్బా! పాపం ఆవిడ కాళ్ళ నొప్పులతో బాధపడుతూన్న లెఖ్ఖచెయ్యకుండా డాభామీదకొచ్చి కాకులకోసం ఇన్ని బియ్యం ఆరబోసారు!" అంటూ లోలోన వాపోయాడు. సశేషం